ఉపాధ్యాయులు విధులను సక్రమంగా నిర్వహించాలి

ప్రతి ఉపాధ్యాయుడు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని నాంపల్లి మండల విద్యాశాఖ ఐఓఎస్ జీ విశ్వనాథగుప్తా అన్నారు. శనివారం ఇసామియాబజార్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలు, హాజరు శాతాన్ని పరిశీలించారు. డిసెంబర్ 4న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న ఎన్ఏఎస్ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. – సుల్తాన్‌బజార్, నవంబర్ 9

14న ఉచిత మధుమేహ వైద్య శిబిరం

అంబర్‌పేట, నవంబర్ 9 : బాగ్‌అంబర్‌పేట గురువాయూర్ శ్రీకృష్ణ మందిరం ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన ఉచిత డయాబెటిస్, డిటెక్షన్ అండ్ ప్రివెన్షన్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు చైర్మన్ డాక్టర్ పి.పుల్లారావు తెలిపారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ శిబిరం కొనసాగుతుందన్నారు. ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, పోస్ట్ లంచ్ బ్లడ్ షుగర్, హెచ్‌బిఏ1సి టెస్ట్, న్యూరోపతి పరీక్షలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళలకు అవకాశం కల్పిస్తే దుర్మార్గ చర్యలు సమసిపోతాయి



భాగ్యలక్ష్మిని సన్మానిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

కాచిగూడ,నవంబర్ 9: అన్ని రంగాల్లో మహిళలకు అవకాశం కల్పిస్తే దేశంలో జరుగుతున్న అనేక దుర్మార్గ చర్యలు సమసిపోతాయిని మాల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం మహిళా సంఘాల సమావేశం మాల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ భాగ్యలక్ష్మిని పోరాట మహిళగా అభివర్ణించారు. అనంతరం జాతీయ ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్‌పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉద్దేశ పూర్వకంగా మహిళా బిల్లును చెత్తబుట్టలో పడేశారని, ప్రస్తుత మోదీ ప్రభుత్వం మహిళా బిల్లుకు తుది రూపు తెచ్చిందని, రానున్న రోజుల్లో మహిళలకు బంగారు భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నయ్య, వెంకటేశ్, రాజు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు సైన్స్ రంగంలో రాణించినప్పుడే దేశ ప్రగతి

సదస్సులో పాల్గొని మాట్లాడుతున్న మెడికల్ కౌన్సిల్ సభ్యురాలు ప్రతిభాలక్ష్మి

సుల్తాన్‌బజార్,నవంబర్ 9: మహిళలు సైన్స్ రంగంలో రాణించినప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుందని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యురాలు డాక్టర్ ప్రతిభాలక్ష్మి అన్నారు. ఈ మేరకు శనివారం కోఠిలోని వీర నారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో ప్రఖ్యాత సైంటిస్ట్ మేడం క్యూరీ జయంతి సందర్భంగా విజ్ఞాన దర్శిని నాయకురాలు శోభారాణి అధ్యక్షతన సైన్స్ రంగంలో మహిళల పాత్ర అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దేశంలో పరిశోధన రంగంలో మహిళల భాగ స్వామ్యం 14 శాతమే ఉండటం విచారకరమని, మహిళల శాతం పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. నేటి తరం విద్యార్థినులు సైన్స్‌ను ప్రేమించి పరిశోధనా రంగంలో విజయాలు సాధించాలని అన్నారు. నేడు భారత దేశంలో మహిళలు మహిళా సైంటిస్టులు అనేక రంగాల్లో దూసుకుపోతున్నారని అన్నారు. అనే క పరిశోధనల్లో తమ ప్రతిభ, సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారని వివరించారు. ప్రస్తుత సమాజంలో మానవ ప్రగతికి మూఢ నమ్మకాలు ఆటంకంగా పరిణమించాయని అన్నారు. విజ్ఞాన ప్రదర్శిని అధ్యక్షుడు రమేశ్ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా పరిశోధనా రంగాల్లో మహిళల సంఖ్య తక్కువగా ఉండటం ఆందోళనకరమైన విషయమని అన్నారు. మహిళలు పరిమిత సంఖ్యలో ఉన్నప్పటికి అనేక పరిశోధనలలో అద్భుతాలు సృష్టించారని అన్నారు. కృషికి తగిన గుర్తింపు రావడం లేదని అన్నారు. దేశంలోని మహిళా సైంటిస్టులు తమ కృషిని తామే చెప్పు కోవాలని లీలావతి డాటర్స్ పేరిట 100 మంది సైంటిస్టులు సైన్స్ రంగంలో విజయాలతో ఒక పుస్తకాన్ని కూడా ప్రచురించారని అన్నారు. విద్యార్థిణి, విద్యార్థుల్లో సైన్స్ పరిశోధన పట్ల ఆసక్తి పెంచడానికి మేడం క్యూరీ జన్మించిన నవంబర్ మాసాన్ని బాలిక సైన్స్ మాసోత్సవం గా విజ్ఞాన దర్శిని నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్ ఫర్ ఉమెన్ సొసైటీ జాయింట్ సెక్రటరీ అశ్విని,తెలంగాణ మహిళా యూనివర్సిటీ పీఆర్‌వో క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర వ్యవసాయానికి నీటి వనరుల సంరక్షణ అవసరం

సావనీర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి జానారెడ్డి, ఎగ్జిబిషన్ సొసైటీ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ గంగాధర్

అబిడ్స్, నవంబర్ 9 : సుస్థిర వ్యవసాయం కోసం నీటి వనరుల రక్షణ, సంరక్షణ ఎంతో అవసరమని రాష్ట్ర మాజీ మంత్రి జానారెడ్డి అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ ఎకనామిక్ కమిటీ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన పర్యావరణ సమతుల్యత, వ్యవసాయ ఉత్పాదకత కోసం సహజ, మానవ నిర్మిత జలాలను పరిరక్షించడం అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాపుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి సావనీర్‌ను ఆవిష్కరించారు. గ్రామాలను దత్తత తీసుకుని వాటిని అభివృద్ధి చేసేందుకు సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మంచినీటి సంరక్షణ, నిర్వాహణ పద్ధతులను పెంపొందించడానికి వనరులను ఉపయోగించాలని కోరారు. ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు కూడా ముందుకు వచ్చి ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవాలని కోరారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా సొసైటీకి ఏ విధమైన అవకాశం కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎగ్జిబిషన్ సొసైటీ ఎకనామిక్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ డి. గంగాధరరావు మాట్లాడుతూ.. మానవ మనుగడకు నీటి ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. నీటి పొదుపు, నీటి సంరక్షణ, నిర్వాహణలో నిపుణులైన సాంకేతిక నిపుణులు, పర్యావరణ వేత్తల పరిశీలనలు, విశ్లేషణలు, సిఫార్సులు వర్క్‌షాపులో ఉంచి ప్రొసీడింగ్‌లను ప్రభుత్వ పరిశీలనకు నివేదించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ ఎకనామిక్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆదిత్య మార్గం, డాక్టర్ ప్రభాశంకర్, ఎస్ఎన్ రాజేశ్వర్, సభ్యులు హరినాథ్‌రెడ్డి, ఆదిత్య మార్గం, అష్వాక్ హైదర్, రంగారెడ్డి, ధీరజ్ జైస్వాల్, వంశ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

మెథడిస్ట్ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్

హెచ్‌టీసీ గ్లోబల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొన్న విద్యార్థులు

అబిడ్స్, నవంబర్ 9 : అబిడ్స్‌లోని మెథడిస్ట్ ఇంజినీరింగ్ కళాశాలలో హెచ్‌టీసీ గ్లోబల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. మెథడిస్ట్, స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలతో పాటు పది కళాశాలల నుంచి 900 మంది విద్యార్థులు హాజరయ్యారు. కళాశాలలో నిర్వహించిన ఆన్‌లైన్ అసెస్‌మెంట్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్ రౌండ్‌ల నుంచి దాదాపు మూడు వందల మందిని షార్ట్ లిస్ట్ చేశారు. తుది ఎంపిక త్వరలోనే కంపెనీ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ మాట్లాడుతూ.. హెచ్‌టీసీ రిక్రూట్‌మెంట్ బృందం షార్ట్ లిస్ట్ చేసిన విద్యార్థులను అభినందిస్తూ తమ కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులంతా తమ విద్యాభ్యాసం పూర్తయ్యే లోపు వారు ఉద్యోగం పొందేలా ప్రత్యేకంగా సీఆర్‌టీ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు విద్య పట్ల ఏకాగ్రతను చూపించి గమ్యాన్ని సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా మెథడిస్ట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభు జి బెనకోప్, డైరెక్టర్ డాక్టర్ ఎం లక్ష్మీపతిరావులు షార్ట్ లిస్ట్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

చెరువులో చేప పిల్లలను వేస్తున్న రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

అబిడ్స్, నవంబర్ 9: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ ప్రాజెక్ట్ నల్లవాగు చెరువులో ఉచిత చేప పిల్లలను ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డితో కలిసి వదిలినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి పాటు పడుతోందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మత్స్యకారుల అభ్యున్నతికి పాటు పడుతున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఉచిత చేప పిల్లల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పైప్‌లైన్ పనుల పరిశీలన

బాగ్‌అంబర్‌పేట డివిజన్ గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు గల్లీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి శనివారం పరిశీలించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తొందరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మాజీద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు మిర్యాల శ్రీనివాస్, మహేశ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, నవంబర్ 9

కేంద్రం దేశ వ్యాప్తంగా కులగణన నిర్వహించాలి

కులగణన సర్వే పత్రాలతో జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి

కాచిగూడ,నవంబర్ 9: బీసీల ఆకాంక్షలను నెరవేర్చడంలో మోదీ ప్రభుత్వం విఫలం చెందిందని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి అన్నారు. శనివారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులగణనపై ముందుకు రావడం శుభసూచికమని, తెలంగాణలో ప్రారంభమైన ఇంటింటి సమగ్ర కులగణన సర్వే మాదిరిగా దేశ వ్యాప్తంగా కులగణన జరిగినప్పుడే బీసీల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. కులగణనకు వ్యతిరేకమైన పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటించి, రాజకీయ సమాధి చేయడానికి బీసీలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కులగణన సర్వే జరుగుతున్న సందర్భంగా ప్రధాన ప్రతిపక్షాలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాళోజీ స్మారక కవితా పోటీలు

తెలుగు టెలివిజన్ రచయితల సంఘం వ్యవస్థాపకుడు నాగబాల డి.సురేశ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎం.కె.రాము

రవీంద్రభారతి, నవంబర్ 9 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భారత్ కల్చర్ అకాడమీ, తెలుగు టెలివిజన్ రచయిత సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా కవి కాళోజీ స్మారక జాతీయ స్థాయి కవితా పోటీలు శనివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ సభకు సభా అధ్యక్షత వహించిన తెలుగు టెలివిజన్ రచయితల సంఘం వ్యవస్థాపకుడు నాగబాల డి. సురేశ్‌కుమార్, సాహితీవేత్త ఎం.కే రాముతో కలిసి జ్యోతి ప్రజ్వలనం చేశా రు. అనంతరం 150 మంది కవులు హాజరై కాళోజీ పైన కవితలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా రసమయి సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎం.కే రాము మాట్లాడుతూ..యువకవులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన 150 మంది కవులకు బహుమతులను ప్రదానం చేశారు.

స్కిల్స్ ఉన్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశలు

జాబ్ మేళాలో పాల్గొన్న ప్రిన్సిపాల్ అచ్యుతాదేవి, ప్లేస్‌మెట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

కాచిగూడ, నవంబర్ 9: స్కిల్, పట్టుదల ఉన్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశలు వెతుక్కుంటూ వస్తాయని నారాయణగూడ రెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అచ్యుతాదేవి అన్నారు. నారాయణగూడలోని రెడ్డి మహిళా కళాశాలలో తెలంగాణ యూజీ అండ్ పీజీ ట్రైనింగ్, ప్లేస్‌మెట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో నగరంలోని వివిధ కళాశాలకు చెందిన 1,000 మంది పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 50 మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, నిరుద్యోగ సమస్యను తరిమికొట్టాలనే లక్ష్యంతో ప్లేస్‌మెంట్ డ్రవ్‌ను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. డి. సంయుక్త, ఎండీ ఆలీమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

లంగర్‌హౌస్‌లో ఆలయాల భద్రతపై పోలీసుల సర్వే

నగరంలో ఆలయాల వద్ద ఇటీవల జరుగుతున్న వరుస ఘటనలతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. దీని కోసం ఆలయాల వద్ద భద్రతకు సంబంధించిన వివరాలను సేకరించే పనిని పోలీసులు చేపట్టారు. శనివారం లంగర్‌హౌస్‌లోని బాపూనగర్‌లో ఉన్న ఆలయాల వద్ద ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్ ఆదేశాలతో కానిస్టేబుళ్లు వివరాలను సేకరించారు.

– మెహిదీపట్నం నవంబర్ 9

మల్లేపల్లిలో వీడీసీసీ రోడ్డు పనులు ప్రారంభం

నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లోని బడీ మసీద్ నుంచి ఘటాలా మసీద్ వరకు జీహెచ్ఎంసీ సర్కిల్ –12 ఇంజినీరింగ్ విభాగం అధికారులు వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. అంతర్గత రోడ్ల అభివృద్ధికి నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ ఆదేశించడంతో పనులను ప్రారంభించామని ఎంఐఎం నాయకుడు జాఫర్‌ఖాన్ తెలిపారు. ఈ రోడ్డును రూ.42 లక్షల నిధులతో నిర్మిస్తున్నామని చెప్పారు.

– మెహిదీపట్నం, నవంబర్ 9

చికిత్సపొందుతూ జర్నలిస్టు మృతి

కేటీడీ నాయుడు(ఫైల్)

తెలుగు యూనివర్సిటీ, నవంబర్ 9: ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో దశాబ్దానికి పైగా పని చేస్తున్న సీనియర్ రిపోర్టర్ కురుచ తిరుపతి దేవుడు నాయుడు(46) శనివారం తుదిశ్వాస విడిచాడు. సుమారు 15 సంవత్సరాలుగా మీడియా రంగంలో పని చేస్తున్న నాయుడు గత నెల అక్టోబర్ 26న ఎంఎన్‌జె క్యాన్సర్ దవాఖాన ఆధ్వర్యంలో జరిగిన క్యాన్సర్‌పై నిర్వహించిన అవగాహన ర్యాలీ న్యూస్ కవర్ చేస్తున్న క్రమంలోనే అస్వస్థతకు గురై కప్పకూలి పోయాడు. వెంటనే ఎంఎన్‌జె దవాఖాన వైద్యులు ప్రథమ చికిత్సతో పాటు సీపీఆర్ చేసి స్థానికంగా ఓ దవాఖానలో చేర్పించి మెరుగైన వైద్యం కోసం అనంతరం నిమ్స్ దవఖానకు తరలించారు. బీపీ కంట్రోల్‌కు రాకపోవడంతో పరిస్థితి విషమించి శనివారం తది శ్వాస విడిచినట్లు తెలిపారు. బషీర్‌బాగ్ చంద్రనగర్ కాలనీలో నివసించే నాయుడుకు భార్య కె.లక్ష్మి, కూతురు సోనియా (20), కుమారుడు యోగేందర్(18) ఉన్నారు. నాయుడు మృతదేహానికి ఆదివారం ఉదయం 10 గంటలకు నారాయణగూడ శ్మశానవాటికలో అంతిమ సంస్కారం నిర్వహించనున్నట్లు తెలిపారు.

పట్టాలపై మహిళ మృతి

కాచిగూడ,నవంబర్ 9: పట్టాలపై మహిళ మృతి చెందింది. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. గుర్తుతెలియని మహిళ(60)శనివారం బుద్వేల్–ఉందానగర్ రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాల పక్కన పడి మృతి చెందింది. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతిరాలి ఒంటిపై గోధుమ రంగు జాకెట్, ఎరుపు రంగు చీర ధరించి. ఎత్తు 5.2 ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 9948695948లో సంప్రదించాలి.

వృద్ధుడు మృతి

కాచిగూడ,నవంబర్ 9: ఫుట్‌పాత్‌పై వృద్ధుడు మృతి చెందాడు. కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ తెలిపిన ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు(60)కాచిగూడ రైల్వేస్టేషన్ ఫుట్‌పాత్‌పై గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుని ఒంటిపై గోధుమ రంగు చొక్క, నీలి రంగు ప్యాంట్ ధరించి ఎత్తు 5.7 ఉన్నట్లు తెలిపారు. వివరాల కోసం 8712660542లో సంప్రదించాలని అడ్మిన్ ఎస్సై కోరారు.

బీసీలకు రక్షణ చట్టం(అట్రాసిటీ)తీసుకురావాలి

బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న జాజుల లింగంగౌడ్, పి. బడేసాబ్

రవీంద్రభారతి,నవంబర్9 : రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో బీసీలపై తరుచుగా జరుగుతున్న దాడులు, కులంపేరుతో దూషించి వేధింపులకు గురిచేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాదిరిగా తెలంగాణలో కూడా బీసీలకు రక్షణ చట్టం(అట్రాసిటి)చట్టం తీసుకురావాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం చైర్మన్ నిరంజన్‌ను కలిసి ఒక వినతిపత్రం సమర్పించి లింగంగౌడ్ మాట్లాడుతూ.. బీసీ కులాలను కించపరుస్తూ మాట్లాడుతున్నారని, గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో కొన్ని కులాలను గ్రామ బహిష్కరణ చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. కొన్ని గ్రామాలలో బట్టలు ఉతకని రజకులను గ్రామ బహిష్కరణ చేసిన సందర్భాలు ఉన్నాయని, వీటిని చైర్మన్‌కు వివరిచారు.ఈ ఘటనలు దృష్టిలో పెట్టుకొని బీసీల కోసం ప్రత్యేక చట్టం రూపొందించాలని ఆయన కోరారు. బీసీల కోసం అట్రాసిటి చట్టం అమల్లోకి తీసుకు వచ్చి కులాలను రక్షించాలని లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్

కార్వాన్, నవంబర్ 9 : ఆటలతో శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉంటారని బీజేపీ నాయకుడు దేవర వంశీ అన్నారు. గుడిమల్కాపూర్ డివిజన్ దివంగత కార్పొరేటర్ దేవర కరుణాకర్ వర్ధంతిని పురస్కరించుకొని తాళ్లగడ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో యువకులకు క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. శనివారం ప్రారంభమైన ఈ టోర్నమెంట్ ఆదివారం ముగుస్తుందని తెలిపారు. ఆదివారం టోర్నమెంట్ ముగింపు సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేత జట్టుకు బహుమతులు అందజేస్తారని తెలిపారు. బీజేపీ నాయకులు రాధాక్రిష్ణ యాదవ్, మురళీ క్రిష్ణగౌడ్, నామా యాదగిరి నేత, శ్రీకాంత్‌సాగర్, కిశోర్‌యాదవ్, శివ్‌రాజ్‌యాదవ్, అశ్విన్ మోడి, నాగరాజ్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న దేవర వంశీ తదితరులు

ఆరోగ్య కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు

కోఠిలోని ఆర్‌హెచ్ఎఫ్‌డబ్ల్యూటీసీ, సుల్తాన్‌బజార్, ఇసామియా బజార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మిక తనిఖీలను నిర్వహించింది. శని వారం డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ వెంకటితో కలిసి అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పుష్ప డ్రగ్స్ స్టోర్‌లను తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ టీం అనిల్, యాదయ్య, వెంకటేశ్వర్లు, కింగ్ కోఠి క్లస్టర్ ఎస్‌పీహెచ్‌వో డాక్టర్ సాయిబాబ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసంత్ కుమార్, డాక్టర్ స్నేహిక, లెప్రసీ డీపీఎం ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, ఫార్మాసిస్ట్ ఆలేఖ్య, సునీల్ రెడ్డి పాల్గొన్నారు.

– సుల్తాన్‌బజార్, నవంబర్ 9

ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు రిమాండ్

సుల్తాన్‌బజార్, నవంబర్ 9: ద్విచక్ర వాహనాల పాత నేరస్తుడిని శనివారం సుల్తాన్‌బజార్ పోలీస్‌లు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి తెలిపిన ప్రకారం.. ఛాదర్‌ఘాట్ ఉస్మాన్‌పురాకు చెందిన కుమిత్ కుమార్ సింగ్(27) ద్విచక్రవాహనాలను దొంగిలించి వాటిని అమ్మి సొమ్ముచేసుకుంటున్నాడు. ఈ నెల 7వ తేదిన అర్ధరాత్రి హనుమాన్‌టెక్డీ ప్రాంతంలోని యాక్సిస్ బ్యాంక్ ఎదురుగా ఉన్న, దర్శ బుక్ బైండింగ్ షాప్ ముందు పార్క్ చేసి ఉన్న యమహా ఎంటీ–15 ద్విచక్రవాహనాన్ని దొంగిలించి అక్కడి నుంచి పరారయ్యాడు. హనుమాన్‌టెక్డీకి చెందిన తోట అఖిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీఎస్ఐ అంకం నరేశ్ కేసు దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి యమహా ఎంటి–15, యాక్టీవా వెహికల్ రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. కాగా నిందితుడిపై 2023లో ఛాదర్‌పీఎస్‌లో రెండు కేసులు,2024 ఫిబ్రవరిలో సుల్తాన్‌బజార్ పీఎస్‌లో ఒక కేసులో నిందితుడిగా జైలుకు వెళ్లి వచ్చాడని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. బైక్‌లను చోరీ చేస్తున్న నిందితుడిని త్వరగా గుర్తించి పట్టుకున్నందుకు డీఎస్ఐ నరేశ్,శ్రీనులను ఏసీపీ శంకర్,ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి ప్రత్యేకంగా అభినందించారు.

ఉద్యమానికి చంద్రపుల్లారెడ్డి ఆదిపురుషుడు

రవీంద్రభారతి,నవంబర్ 9: దివంగత చంద్ర పుల్లారెడ్డి ప్రతిఘటన ఉద్యమానికి ఆది పురుషుడని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అన్నారు.కాంమ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40వ వర్ధంతి సభ శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా పౌరహక్కుల రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, సీపీఐ ఎంఎల్ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్, సభా అధ్యక్షుడిగా భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి చిట్టిబాబు,వక్తలుగా బద్ద సత్యనారాయణ, షేక్‌షావలి సంపంగి పద్మ హాజరయ్యారు. ఈ సమావేశంలో సుధాకర్, జయరాం, మహ్మద్‌రషీద్,సిద్దిరాజు, సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వర్ మహారాజ్ జయంతి వేడుకలు

మహారాజ్ జయంతి పూజలో పాల్గొన్న సమాజ్ ప్రతినిధులు

అబిడ్స్, నవంబర్ 9 : ఎస్ఎస్‌కె రహీ